# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 14 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 278 | పేజీలు 07 | వెల : 6/-


## ఢిల్లీ మద్యం కేసులో కవిత నుంచి సీబీఐ ఆరా

### దశలవారీగా స్టేట్‌మెంట్ రికార్డు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను తొలిరోజు సీబీఐ అధికారులు సుమారు మూడు గంటల పాటు విచారించారు. కోర్టు ఆదేశాలు, నిబంధనల ప్రకారం ఢిల్లీ లోధి రోడ్ - జవహర్ లాల్ నెహ్రూ మార్గ్ లోని సీబీఐ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేశారు. విశ్వసనీయంగా సేకరించిన సమాచారం ప్రకారం.. ప్రతి 48 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలన్న మిగతా 7లో..

## రూ.1500కోట్ల వడ్ల కుంభకోణం..



- రేవంత్ సర్కార్ అవినీతికి పరాకాష్ట
- ధన సేకరణ పై ఉన్న ఆసక్తి ధాన్య సేకరణ పై లేదు
- తెలంగాణ రైతుల దుస్థితి చూస్తుంటే ఏడుపోస్తుంది
- ధాన్యం కుంభకోణం పై బీజేపీ సైలెంట్
- కాంగ్రెస్, బీజేపీ రెండూ తొడుదొంగలే
- తెలంగాణ నెత్తిపై కాంగ్రెస్ అవినీతి కత్తి
- డబుల్ 'ఆర్' ట్యాక్స్ లో ఫస్ట్
- ఆరు గ్యారెంటీలలో లాస్ట్

7లో..

### మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి

## గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్



- 12మంది విద్యార్థులకు అస్వస్థత
- సత్వర చికిత్స అందించడంలో విఫలమైన గురుకుల పాఠశాల సిబ్బంది..
- ప్రాణాపాయ స్థితిలో చేరుకున్న ఇద్దరు విద్యార్థులను హైదరాబాద్‌కు తరలింపు.. మెరికల్, రెయిన్‌బో ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స..

6లో..



## కాంగ్రెస్ మెడలు వంచుదాం

- బీజేపీకి నూకలు బుక్కిద్దాం
- మతపిచ్చి లేపటం తప్ప చేసిందేం లేదు
- మోడీ తప్పితే ఈడీ ఇదే ఆ పార్టీ విధానం: కేసీఆర్
- మెడికల్ కాలేజీ కోసం వంద లేఖలు రాసినం
- చేవెళ్ల సభలో కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వడ్లు కొనాలని కోరితే తెలంగాణ ప్రజలనే నూకలు బుక్కాలన్న బీజేపీకి నూకలు బుక్కిపిద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సభలో ఆయన మాట్లాడుతూ.. 'బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉన్నది. ప్రజలకు, చేవెళ్ల యువత, మహిళలకు, అందరికీ దండం పెట్టి చెప్తున్నా. భావోద్వేగాలు పెంచటం, మతపిచ్చి లేపటం తప్ప.. బీజేపీ హాయంలో ఏదైనా ఒక మంచిపని జరిగిందా? పెట్రోల్ ధర ఎంత? డీజిల్ ధర ఎంత? ప్రజలు ఆలోచన చేయాలి. గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా మోసం జరుగుతుంది. ఈ బీజేపీ పదేండ్లలో దేశంలో 157 మెడిల్ కాలేజీలు మంజూరు చేసింది. వాటిల్లో తెలంగాణకు ఒక్కటైనా ఇవ్వాలని వంద ఉత్తరాలు రాసినా. ఒక్కటీ ఇవ్వలేదు. ఒక్క కాలేజీ ఇవ్వని బీజేపికి ఒక్క ఓటు కూడా ఎందుకు వేయాలి? చట్టప్రకారం దేశంలో ఎన్ని జిల్లాలుంటే జిల్లాకొక నవోదయ పాఠశాల పెట్టాలె. మన కొత్త జిల్లాలకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలె. అవి వస్తే.. బీసీలు, ఎస్సీలు, ఎస్టీల పిల్లలకు, అందరికీ దాంట్లో అవకాశాలు దొరుకుతాయి. నవోదయ పాఠశాలల కోసం వందకు పైగా ఉత్తరాలు రాసినా, 50 సార్లు స్వయంగా మోదీని అడిగినా ఒక్క నవోదయ పాఠశాల కూడా తెలంగాణకు ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించి, ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటూ ఎందుకు వేయాలి?

**బీజేపీని నేలకేసి గుద్దాలె :** మోదీ నా మెడమీద కత్తిపెట్టి.. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టకపోతే రాష్ట్రానికి వచ్చే నిధులు బంజేస్తా, సంవత్సరానికి రూ.5 వేల కోట్లు గుంజుకుంటా అని బెదిరించిండు. నా ప్రాణం పోయినా సరే.. నేను పెట్టనని చెప్పిన. అన్నట్టే మీటర్లు పెట్టలె. అందుకే ఆనాడు సంవత్సరానికి రూ.5 వేల కోట్లు కోసిండు మోదీ. రూ.30 వేల కోట్ల నష్టం రాష్ట్రానికి వచ్చింది. రైతుల బాధలు తెలుసు కాబట్టి.. కరెంటు వాళ్లకు అవసరం కాబట్టి.. రైతుల మీద భారం పడొద్దని ఆనాడు ఆ నిర్ణయం తీసుకున్నా. ఇయ్యాల బీజేపీ అభ్యర్థికి ఓటు వేస్తే ఏమైతదది? మీటర్లు పెట్టుమని చెప్పంగ కూడా మాకే ఓటు వేసింర్రు.. మాకే గుద్దింర్రు.. పెట్టుర్రా! ఇగ మీటర్లు అంటరు. మీటర్లు రావాల్నా వద్దా? మీటర్లు రావొద్దంటే బీజేపీని నేలకేసి గుద్దాలె. అప్పుడే మనకు తెలివితేటలున్నట్టు. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు.

**నూకలు తినాలన్నోడిని ఏం చేద్దాం? :** తెలంగాణలో రైతులు వ్యవసాయం బాగా చేసింర్రు. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కూడా వడ్లు బాగా పండినయ్. కాంటాలు పెట్టి ఎక్కడికక్కడే కొన్నాం. బ్యాంకుల్లో డబ్బులేసినం. మధ్య దళారి లేకుండా మద్దతు ధర ఇప్పించినం. ధాన్యం ఎక్కువ పండిందని, కేంద్రమంత్రిని వడ్లు కొనాలని అడిగితే.. యాసంగి వడ్లు నూకలు అవుతయన్నారు. పారా బాయిల్డ్ రైస్‌కు ఆర్డర్ ఇవాలని అడిగితే 'మీ ప్రజలకు నూకలు తినటం అలవాటు చేయండి. మీరు కూడా నూకలు తినుండ్రి' అన్నడు. తెలంగాణ ప్రజలు నూకలు తినాల్నట. మనల్ని నూకలు తినుమని చెప్పిన బీజేపీకి నూకలు బుక్కిపిద్దామా? ఓట్లు వేద్దామా? అనేది మీరే ఆలోచన చేయాలి. మన ఏడు మండలాలు తీసుకొని ఆంధ్రాకు అప్పగించింది బీజేపీ. ఏటా 300 మెగావాట్ల కరెంటు వచ్చే మన సీలేరు ప్రాజెక్టును బలవంతంగా గుంజి.. ఆంధ్రాకు అప్పగించింది. మన ఐటీఐఆర్‌ను క్యాన్సిల్ చేసింది. కాజీపేటలో రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ పెట్టనేలేదు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టుమంటే పెట్టలేదు. ఒక్క మెడికల్ కాలేజ్, ఒక్క నవోదయ స్కూలూ ఇవ్వలేదు' అని పేర్కొన్నారు.

## 14న కరీంనగర్‌లో దీక్ష చేస్తాం

- మంత్రి పొన్నం ప్రభాకర్
- బీజేపీ, బీఆర్ఎస్ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తాం
- 17 లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ దీక్షలు చేస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ ఈనెల 14న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దీక్ష చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్రంలోని 17 పార్లమెంటు స్థానాల పరిధిలో దీక్షలు చేస్తామని మంత్రి తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఫిషర్‌మెన్ సెల్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి కోట శ్రీనివాస్‌లతో కలిసి మంత్రి పొన్నం మాట్లాడారు. గత పదేళ్లలో తెలంగాణకు ఏమీ చేయకుండా విభజన చట్టంలోని ఏ ఒక్క హామీని నెర వేర్చకుండా ఏ మొహం పెట్టు కుని బీజేపీ నేతలు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడుగుతారని వారు ప్రశ్నించారు. దేశంలోని నవరత్నాల కంపెనీలను అమ్మే స్తున్న బీజేపీకి ఒక ఎజెండా లేదని, కేవలం రాము డుపేరిట అక్షింతలు, కుంకుమలను ప్రజలకిచ్చి ఓట్లడుగుతున్నారని మండిపడ్డారు. దళితులు, బీసీలు, మైనార్టీలకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. తెలంగాణ ఉద్యమాన్ని, ఉద్యమంలో యువత బలిదానాలను బీజేపీ అవహేళన చేసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌కు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రైతుల ఆత్మహత్య లకు బీజేపీనే కారణమని విమర్శించారు. కరీంనగర్ లోక్‌సభ అభ్యర్థి ఎవరన్నది ఏఐసీసీ నిర్ణయిస్తుందని వెల్లడించారు.

## నేడే బిజెపి మేనిఫెస్టో విడుదల



న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ తన మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనున్నది. సంకల్ప పత్ర పేరిట బిజెపి మేనిఫెస్టోను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో విడుదల చేయనున్నారు. సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన హామీలతోపాటు తమ వికసిత భారత్ లక్ష్యానికి చెందిన రోడ్డు మ్యాపును బిజెపి ఈ మేనిఫెస్టోలో పొందుపరచనున్నట్లు తెలుస్తోంది. కాగా..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నాడే బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనుండడం విశేషం. ప్రధాని మోడీతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు పలువురు కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తమ సైద్ధాంతిక వాగ్దానాలలో ప్రధానమైన అయోధ్యలో రామాలయ నిర్మాణం, జమ్మూ కశ్మీరులో 370వ అధికరణ రద్దు వంటివి ఇప్పటికే నెరవేర్చడంతో తాజా మేనిఫెస్టోలో బిజెపి తన సాంస్కృతిక, హిందుత్వ అజెండాను ఏ విధంగా పొందుపరుస్తుందో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. ప్రధాని మోడీ తరచు ప్రస్తావించే నాలుగు కులాలు,యువత, మహిళలు, రైతులు, పేదలకు సంబంధించి రానున్న ఐదేళ్లలో తీసుకునే చర్యలను ఈ మేనిఫెస్టోలో వాగ్దానాలుగా చేర్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సారథ్యంలో బిజెపి నియమించిన మేనిఫెస్టో కమిటీ రెండు సార్లు సమావేశమైంది. ప్రజల నుంచి సూచనలను తీసుకోవడానికి దేశవ్యాప్తంగా బిజెపి వ్యాన్లను పంపడంతోపాటు సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించింది. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సలహాలపై విస్తృతంగా చర్చలు జరిపి మేనిఫెస్టోలో చేర్చినట్లు వర్గాలు తెలిపాయి.

## 20న ఇంటర్ ఫలితాలు?

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ ఫలితాలు ఈ నెల 20వ తే దీన వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏ డాది ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియను గ త 10 నుంచి ప్రారంభం కాగా, మొత్తం 4 వి దతల్లో ఈ ప్రక్రియను నిర్వహించారు. మా ర్కుల నమోదుతోపాటు ఎలాంటి సాంకేతికపరమైన ఇబ్బందులూ రాకుండా తగిన జా గ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రం లో ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో.. ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకున్న తర్వాత అధికారులు ఫలితాలను వెల్లడించనున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024


## హనుమాన్ స్వాములకు బిక్ష కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీనివాస క్యాంప్ 18వ వార్డులో గల శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ మాల దారులకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ క్యాంపు కు చెందిన జివీవీ సత్యనారాయణ దంపతులు 550 మంది హనుమాన్ మాలదారణ స్వాములకు శనివారం ఆలయ ప్రాంగణంలో బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా హనుమాన్ మాలదారణ స్వాములు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్ష స్వీకరించిన స్వాములకు జివీవీ సత్యనారాయణ దంపతులు తాంబూలాన్ని అందించి స్వాములచే ఆశీర్వచనలు పొందారు.

## హనుమాన్ స్వాముల బిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ కోళ్లఫారం (డక్ ఫారం) హన్మాండ్లు రవి, తన ఇంటిలో హనుమాన్ స్వాములకు బీక్ష (భోజనం) ఏర్పాటు చేశారు. ముందుగ అక్కడికి చేరికున్న హనుమాన్ స్వాములు పీఠం పెట్టి పూజ జరిపించారు. అనంతరం బిక్షచేసి, తాంబులాలు స్వీకరంచి, కుటుంబసభ్యులకు ఆశీర్వాదం ఇచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామీ మాట్లాడుతూ, హనుమాన్ మాలస్వాములు మండలము పాటు కఠోర హనుమాన్ దీక్ష చేపట్టి హనుమాన్ జయంతికి మాల విజర్జన చేస్తామని, ఈ స్వాములకు ఎలాటి సేవచేసుకున్న, బిక్ష (భోజనం) . చేయించిన, హనుమంతుని కృపతో అనుకున్నపనులు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమములో నర్సింగ్ రావు గురుస్వామీ,తోపాటు, గంగరమంద స్వాములు, మాదాపూర్ స్వాములు, అలాగే నిజామాబాద్ స్వాములు, రవి, వారికుటుంబసభ్యులు, సివిల్ స్వాములు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అగ్ని ప్రమాదాలు సంభవించ కుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బోధన్ ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు, గోడ ప్రతులను బోధన్ పట్టణం లోని అగ్ని మాపక శాఖ కార్యాలయంలో శనివారం బోధన్ ఆర్డీవో ఏ.రాజేశ్వర్ ఆవిష్కరించి మాట్లాడారు.ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అజాగ్రత్తగా వ్యవహరించవద్దని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నా యని పేర్కొన్నారు.అగ్ని ప్రమాద నివారణ చర్యలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఏ మాత్రం ప్రమాదాలు జరగవని ఆస్తి కూడా ఏ మాత్రం నష్టం జరగదని ఆయన అన్నారు. అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే 101కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అగ్నిప్రమాదాల నుంచి విముక్తి కలిగేందుకు ఆస్తులను రక్షించుకునేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు.ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ అధికారి గంగదాస్, సిబ్బంది నర్సయ్య, వారీస్, హమీద్, అబ్దుల్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రాముడి గండి హనుమాన్ ఆలయ పూజలో పాల్గొన్న బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ లో గల కోదండ రాముడి గండి హనుమాన్ ఆలయ ఆవరణలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, స్థానిక జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. అదేవిధంగా వెంకటేశ్వర ఫంక్షన్ హల్ ఇబ్రహీంపట్నం లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండల కేంద్రంలో లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హల్ లో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. రాయికల్ మండల్, టౌన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు చేర్చాలి**

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలి**

**రైతులకు సూచించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇందల్వాయి, తిర్మన్ పల్లి లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ శనివారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు, లేదా రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే సాయంత్రం సమయాలలోనూ ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 466 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు, కడ్తా వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలోని కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్ తదితరులు ఉన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరం

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హితవు పలికారు. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను, గోడప్రతులను కలెక్టర్ శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., విపత్తులు గోదాములలో, షాపింగ్ మాల్ లో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక కేంద్రం జిల్లా అధికారి జి. మురళీ మనోహర్ రెడ్డి, ఏడీఎఫ్ఓ వి. భాను ప్రతాప్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెళ్లి చేసుకొని మోసం చేశాడంటూ బాధితురాలు విఘ్నేశ్వరి

**కులం తక్కువ దాన్నని అభార్షన్ చేయించారు**

**నా భర్తను నాకు అప్పగించి న్యాయం చేయాలంటూ అవేదన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

6 నెలల క్రితం పెళ్లి చేసుకొని గర్భవతిని చేసి అనంతరం కులం తక్కువ అని వదిలేశారని నిజామాబాద్ జిల్లాలోని రూరల్ మండలం ఆకుల కొండూర్ కు చెందిన బాధితురాలు మదాస్తు విఘ్నేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో కుటుంబ సభ్యులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాధితురాలు విఘ్నేశ్వరి మాట్లాడుతూ.. ఒకే గ్రామానికి చెందిన దీపక్ తో గత ఏడాదిన్నర నుంచి ఒకరినొకరం ఇష్టపడి ఫోన్ మెసేజ్ ద్వారా ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని, హైదరాబాద్ లో అపోలో ఫార్మసీలో పని చేస్తున్న నా వద్దకు దీపక్ వచ్చి అపోలోలో ఉద్యోగంలో చేరడంతో పాటు నన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పడంతో నమ్మి మోసపోయానని అన్నారు. ఒకే ఊరు వాళ్ళం కదా మా అమ్మ నాన్నలను ఒప్పిస్తానని చెప్పడంతో ఇద్దరు మధ్య పరిచయం మరింత పెరిగిందని ఆమె సోదరి సంధ్య, భావ రాజుకు పరిచయం చేసి నేను పెళ్లి చేసుకోబోతున్నానని, అమ్మానాన్నలకు మీరే ఒప్పించాలని దీపక్ చెప్పడం జరిగిందని, అక్క బావలు అభ్యంతరం చెప్పకపోవడంతో దీపక్ ను పూర్తిగా నమ్మి, శారీరక సంబంధానికి బలవంతం పెట్టడంతో ఒప్పుకున్నానన్నారు. 2023లో అక్టోబర్ 17న హైదరాబాద్ లోని బల్కం పెట్ ఎల్లమ్మ గుడిలో పెళ్లి చేసుకున్నామని, 2024 జనవరి 5న గర్భం దాల్చడంతో నాకు మాయా మాటలూ చెప్పి అబార్షన్ చేయించారని అన్నారు. మార్చ్ 20 వరకు తనతో ఉన్న దీపక్ ను వాళ్ళ అక్క, తాతయ్య, బాబాయ్ లు వచ్చి నా నుంచి వేరు చేశారని ఆరోపించారు. మార్చ్ 21 నుంచి నా నుంచి దూరంగా ఉంటున్నడని ఈ విషయాన్ని ఏప్రిల్ 2న రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఇప్పటి వరకు 13 రోజులు గడుస్తున్న పోలీస్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. నాకు న్యాయం చేసి నా భర్తను నాకు అప్పగించండని వేడుకున్నారు. ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షురాలు సబ్బాని లత, విఘ్నేశ్వరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'పుష్ప 2 ది రూల్' టీజర్‌తో పూనకాలు

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'పుష్ప 2 ది రూల్'. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అల్లు అర్జున్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ అందరికీ పూనకాలు తెప్పిస్తోంది. ఈ టీజర్‌లో అల్లు అర్జున్ గంగమ్మ జాతర గెటప్‌లో వీర మాస్ అవతార్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇంతకు ముందు టాలీవుడ్‌లో ఏ హీరో కనిపించని విధంగా ఊర మాస్ అవతార్‌లో కనిపించి సినిమాపై అంచనాలను అమాంతంగా పెంచేశారు. ఇందులో అల్లు అర్జున్ చీరకట్టి కాలు వెనక్కి మడిచి పైట కొంగుని అందుకున్న తీరు చూస్తుంటే సినిమా అస్సలు తగ్గేదేలే అన్నట్లుగా ఉండబోతుందనే హింట్‌ని ఇచ్చేస్తోంది. ఇందులో అల్లు అర్జున్ లుక్, దేవిశ్రీ ప్రసాద్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రపంచ సినీ ప్రేక్షకులంతా మరోసారి పుష్పరాజ్ గురించి మాట్లాడుకునేలా చేస్తోంది. ఈ సినిమాలో అల్లు అర్జున్ విశ్వరూపం చూడబోతున్నారనేది ఈ టీజర్‌తో మరోసారి సుస్పష్టమైంది. ఇక ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## సైన్స్ ద్వారా సాధించే ఫలాలు సామాన్యునికి చేరాలనేదే తపన

**జె వి వి జాతీయ గౌరవ అధ్యక్షుడు సిద్ధార్థ రామ్మోహన్రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సైన్స్ ద్వారా సాధించే ఫలాలు సామాన్యునికి అందాలనేదే నా తపన అని జన విజ్ఞాన వేదిక జాతీయ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ పీ. రామ్మోహన్రావు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆయన వ్రాసిన "మీరు కుశలమేనా" అనే పుస్తకానికి గాను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నాగసూరి గౌరమ్మ సంజీవయ్య కీర్తి పురస్కారాన్ని అందచేసిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు సైన్స్ మూలమని, ప్రశ్నయే ప్రగతికి ఆధారమన్నారు. ఈ సందర్భంగా జేవీవీ సంస్థకు, ఆయనను సన్మానించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షుడు కోయెడి నర్సింలు మాట్లాడుతూ సైన్సును నమ్ముకొని అనేక సంవత్సరాలుగా ప్రజల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనను నింపుతూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సభలో ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్ రావు, శ్రీశైలము మాట్లాడుతూ వారు అందరికి ఆదర్శమని, భార్యభర్తలిద్దరూ వైద్య ఆరోగ్య రంగాల్లో చాలా కృషి చేశారన్నారు. జేవీవీ రాష్ట్ర అధక్షుడు నర్రా రామారావు మాట్లాడుతూ ఆయన వ్రాసిన పుస్తకాన్ని పరిచయం చేస్తూ జేవీవీలో సైన్సు, సామాజిక, సాంఘీక రంగాల్లో చేసిన కృషిని వివరించారు. డాక్టర్ జయని నెహ్రూ మాట్లాడుతూ సైన్సు, సామాజిక సేవ కార్యక్రమాల్లో తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. కే. రామ్మోహన్ రావు, డాక్టర్ సూరి, డాక్టర్ కవిత రెడ్డి, డాక్టర్ రాంచందర్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ వెంకట్, ప్రముఖ కవి చందన్ రావు మాట్లాడుతూ ఆయన చేసిన కృషికి పద్మ శ్రీ ఇవ్వవచ్చని అంటూ వారిని అభినందించారు. మంద్రు శ్రీనివాస్, రాజశేఖర్ తో పాటు ఈ సందర్భంగా అనేక మంది ఆయనను ఘనంగా సన్మానించారు. జేవీవీ నాయకులు సంజీవరెడ్డి ఆహ్వానించగా, రామకృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది.

## సింగిడి పోస్టర్ రిలీజ్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి



ఏబీవీపీ రాష్ట్రీయ కళామంచ్ శంషాబాద్ జిల్లా లోనీ శంకర్ పల్లి నగరంలో వివిధ కళాశాలలో సింగిడి పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కళాశాలలో విద్యార్థులకు సింగిడి కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భగా నగర కార్యదర్శి నీతిన్ మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీలో జరగాల్సిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహించబడుతున్నాయని శాస్త్రీయ నృత్య (బృందం) జానపద నృత్య (బృందం) జానపద పాటలు (బృందం) ఏకపాత్రాభినయం, లఘు చిత్రం, యువ కవి సమ్మేళనం, డప్పు, శాస్త్రీయ నృత్యం (సోలో) శాస్త్రీయ గీతాలు (సోలో), రంగోలి, శిల్పకళ, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, సాంప్రదాయ వస్త్రాలంకరణ ఇటువంటి మంచి కార్యక్రమాలు అనగా విద్యార్థుల్లో చదువుతో పాటు సాంస్కృతిక కళలు బయట పెట్టడమే ఈ సింగిడి ప్రోగ్రాం యొక్క ఉద్దేశం కాబట్టి అలాగే పైన ఉన్నటువంటి కార్యక్రమాల గురించి కూడా విద్యార్థినీ , విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సింగిడి పోస్టర్ల ఆవిష్కరణలో శంకర్ పల్లి వైస్ ప్రెసిడెంట్లు శివ శంకర్ యాదవ్, వడ్ల శివ, కళామంచ్ కన్వీనర్ అంజి అలాగే శంకర్ పల్లి జాగృతి డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ తరుణ్, సంయుద్దీన్,సతీష్, మానస, శ్వేత కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024


# ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి ప్రత్యర్థి అభ్యర్థుల చెక్

**ప్రత్యర్థులైన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు**
**హైకోర్టులో పిటిషన్ దాఖలు**
**నామినేషన్ సమయంలో సమర్పించిన**
**అఫిడేవిట్ లో పూర్తి సమాచారం**
**లేదంటూ పిటిషన్**
**జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా ఆర్మూర్**
**నియోజకవర్గంలో ఎత్తుగడ**
**కోర్టు ఉత్తర్వు పై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆర్మూర్ నియోజకవర్గ శాసనసభ సభ్యుడు పైడి రాకేష్ రెడ్డికి చుక్కెదురైంది. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి తన ప్రత్యర్థులైన ఇద్దరు అభ్యర్థులు షాక్ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల అధికారులకు నామినేషన్ల దాఖలు చేసిన సమయంలో బిజెపి అభ్యర్థి అయిన పైడి రాకేష్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్లో పూర్తి సమాచారం ఇవ్వకుండా తప్పుడు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి హైకోర్టులో అపీలు చేసి పిటిషన్లను దాఖలు చేసి కేసులు వేశారని తెలిసింది. అయితే గత ఏడాది డిసెంబర్ 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆర్మూర్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పైడి రాకేష్ రెడ్డి పోటీ చేసిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి స్వల్ప ఆదిత్యంతో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందారు. స్వల్ప తేడాతో రెండవ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి, ఇక మూడో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఆశన్న గారి జీవన్ రెడ్డి ఉన్నారు. అంతకుముందు ఎన్నికల నామినేషన్ లో దాఖలు చేసిన అఫిడవిట్ లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారంటూ కాంగ్రెస్ నాయకుడు అప్పటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి వినయ్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాకేష్ రెడ్డి పై దాఖలు చేసిన అఫిడవిట్లో ఆస్తుల విలువను తక్కువ వేసి చూపించారని, హైదరాబాదులోని వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన గోడౌన్ గురించి అఫిడవిట్లో ప్రస్తావించలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో వాడిన ఐదు వాహనాలపై గతంలో విధించిన జరిమానాలు చెల్లించ కుండానే వినియోగించారని పిటిషన్ లో పేర్కొన్నారు. ఇకపోతే బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి హైకోర్టులో రాకేష్ రెడ్డి పై ఇంకొక ఆపిల్ వేసి పిటిషన్ దాఖలు చేసి కేసు వేసినట్లు తెలిసింది. ఎన్నికల అధికారులకు ఇచ్చిన అఫిడవిట్లో కేసుల విషయం చూపలేదని జీవన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై పోటీ చేసి ఓటమి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు వినయ్ రెడ్డి జీవన్ రెడ్డిని వేర్వేరుగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసి కేసులు వేయడం జిల్లాలోనే చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు పార్టీల ఇద్దరు నాయకులు ప్రస్తుత ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పై కోర్టులో పిటిషన్ వేయడం పట్ల ఆర్మూర్ ప్రాంతంలో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. ఈ ఇరువురు నాయకులు దాఖలు చేసిన పిటిషన్ లపై న్యాయస్థానం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వనుందో అనేది తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

# మేడే స్ఫూర్తితో మోడీని గద్దె దింపుదాం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కార్మిక చట్టాలను రద్దు చేసిన భారత ప్రధాని మోడీని మే డే స్ఫూర్తితో గద్దె దింపుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సంబంధించిన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడు తూ కార్మిక హక్కులకై పోరాడి సాధించిన 138వ మే డే ను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మిక వర్గం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో 104 సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఈ దేశ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట తప్పారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు అంబానీ, ఆదాని లాంటి వ్యాపార సంస్థలకు చేయూతనిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తున్నారని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయకుండా, కనీస వేతనాల చట్టాన్ని పునరుద్ధరిం చకుండా నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నారని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 50 కోట్ల మంది కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావడంలో విఫలమయ్యారని, ప్రజలు కార్మికులు సమస్యలపై దృష్టి మళ్లించడానికి మతం పేరుతో, రాముడి పేరుతో ప్రజల ఆలోచనలు తప్పుదారి పట్టించి ప్రజల సంపదను పెట్టుబడిదారులకు ధారాధర్మం చేస్తున్న మోడీని ఇంటికి పంపితే తప్ప భారతదేశం బాగుపడే పరిస్థితి లేదని అన్నారు. అయితే మే డే స్ఫూర్తితో ఈ దేశ కార్మిక వర్గం మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి. నర్సింగరావు, నాయకులు హనుమాన్లు, అనిల్, దేవేందర్, చక్రపాణి, సాయిలు, భాగ్యలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 9నుండి ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రం లో గల అతి పురాతన శ్రీరామ మఠం లో ఈనెల 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీరామ మఠం నిర్వాహకులు తెలియజేశారు.ఎడపల్లి మండల కేంద్రంలో 368 సంవత్సరాల క్రితం ఛత్రపతి శివాజీ మహరాజ్ గురువైన సమర్ధరామదాసు నిర్మించినంటువంటి శ్రీరామమఠంలో ప్రతి ఏటా శ్రీరామ నవమి ఉత్సవాలను ఘనంగా జరపబడుతాయని తెలిపారు. ఈ మేరకు మఠం పీఠాధిపతి జయరాం మహరాజ్ మఠం నిర్వహకులతో కలిసి ఉత్సవాలకు సంబందించిన కరపత్రాలను, గోడప్రతులను విడుదల చేశారు.ఈసందర్భంగా మఠం పీఠాధిపతి జయరాం మహరాజ్ మాట్లాడుతూ...ఈ నెల 9 నుండి 18వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా 17వ తేదిరోజున శ్రీరామ జన్మఉత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సంతానలేమితో బాధపడుతున్న దంపతులు బాలరాముణ్ణి ఒడిలోకి తీసుకోవడం వల్ల సంతానం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు.అనంతరం 18వ తేదీ రోజున స్వామివారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరపబడుతుందని అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మఠం ఉపపీఠాధిపతి సురేష్ ఆత్మారామ్, మాజీ ఉ పసర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మఠం నిర్వాహకులు, పరశురాం మహరాజ్, శ్రీపతి పంతులు, గ్రామస్తులు ఆత్మేల శ్రీనివాస్, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# గంభరావుపేటలో పిట్ల పోచవ్వ దినకర్మ

టైమ్స్ అఫ్ వార్త-గంభీరావుపేట్




గంభరావుపేటలో కీర్తిశేషులు, పిట్ల చికోటి పోచమ్మ దినకర్మ ఆదివారం 14న గంభరాజపేట నివాసంలో జరుగుతుంది. కావున బంధుమిత్రులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారి యొక్క కుమారుడు పిట్ల రాజయ్య, పిట్ల నర్సింలు, వారి యొక్క కూతురు జయ, వరలక్ష్మి, అల్లుడు వంగూరు వెంకటేష్ కుమార్ టైమ్స్ అఫ్ వార్త రిపోర్టర్ బిక్కనూర్

# పాస్ పోర్ట్ పోయిందని పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు..

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో తన పాస్ పోర్ట్ పోయిందని, అమ్రాద్ తాండా కు చెందన వ్యక్తి పిర్యాదు చేశారు.మాక్లూర్ మండల అమ్రాద్ తాండా కు చెందిన, నేనావత్ హన్మంత్ రావు అనె వ్యక్తి, ఎ 7588729 నంబర్ గల తన పాస్ పోర్ట్ పోయిందని, శనివారం మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నందిపేట్ మండలంలో ఎక్సైజ్ బృందాల దాడులు

**ఐలాపూర్ లో అక్రమ మద్యం స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండలంలో గల ఐలాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాదు జిల్లా దీసి డిపిఈఓ ఆదేశాల మేరకు ఎస్ హెచ్ ఓ నిజామాబాద్ సి.ఐ దిలీప్ ఆధ్వర్యంలో డిటిఎఫ్, ఏసి ఈఎన్ఎఫ్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నందిపేట మండలం లోని ఐలాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి అనిల్ కుమార్ నివాస గృహంలో తనిఖీ నిర్వహించగా గోవా రాష్ట్రానికి చెందిన చెందిన 2 లీటర్ల మోతాదు కలిగిన రెండు బ్లెండర్స్ ప్రైడ్ విస్కీ బాటిల్స్, మధ్యప్రదేశ్ కి చెందిన 180 మోతాదు కలిగిన 35 మెక్డోవేల్ విస్కీ బాటిల్స్ మొత్తం 10.3 లీటర్లు, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 5.23 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్ హెచ్ ఓ వెల్లడించారు. ఇదిలా ఉండగా మధ్యప్రదేశ్ కు చెందిన మెక్ డవల్ విస్కీ సప్లై చేసిన బాసరకు చెందిన అంబాకంటి రాజు ను, ఇద్దరినీ అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నిజామాబాద్ ఏసి ఎన్ఫోర్స్మెంట్ బృందం, నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ బృందం, నిజామాబాద్ ఎస్హెచ్ఓ బృందాలు పాల్గొన్నారు. ఎట్టి పరిస్థితిలో ఇతర రాష్ట్ర మద్యం రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు, ఈ విషయంలో ఎవరికైనా సమాచారం ఉంటే నిజామాబాద్ ఎస్హెచ్ఓ 8712658973, లేదా ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 18004252523కు సమాచారం అందించాలన్నారు.

# అకాలవర్షంతో అన్నదాథ విలవిల..16 గంటలు ముసురే

**నేలపట్టమైన వరిపోలాలు..**
**కల్లాలలో తడిసిన దాన్యం కుప్పలు..**

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్



మాక్లూర్ మండల గ్రామాలతోపాటు, మాక్లూర్ కేంద్రములో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు ముసురు కురిసింది. దీనితో అరుంగాలలు కష్టపడి పండించాన వరి పంట, పూర్తిగా నేలకొరిగింది. దీనితో పంట పొలాలో నిరునిలిసి,కోసిన వడ్లు బయటకు తేవటానికి వీలులేకుండ ట్రాక్టర్లు నిలిచిపోయాయి. కోతమిషన్లు ఎక్కడికక్కడనే నిలిచాయి. కొందరు రైతులు రెండురోజుల ముందు కోతకోసి కల్లాలో అరబెట్టిన వడ్లు,తడిసి ముద్దాయి నాయి .దీనితో అన్నదాత ఏమిచేయలేక విలవిల కొట్టుకు న్నాడు. చేతికందిన పంట నేలపాలయింది. ఇంకా శనివారం కూడా అకాశం మేగాంతమై యున్నది. ఇంకా ఈరోజు కూడా వర్షం కురుస్తే, పంటచేనులోనే మొలకలు వచ్చే ప్రమాదము పొంచియున్నదని,అన్నదాత లబోదిబో మంటున్నాడు. అకాల వర్షంవలన నష్టపోయిన అన్నదాతను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరు చున్నారు.

# అకాల వర్షాలతో అయోమయంలో అన్నదాతలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి చిక్కినట్లే చిక్కి చేజారింది. అకాల వర్షం ఇలా వచ్చి చేతికొచ్చిన పంటను గద్దలా తన్నుకపోతుందని రైతులు,కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు.కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో చేతికి రాకుండా పోతుండటం తో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అతివృష్టి, అనావృష్టి, కల్తీ విత్తనాలతో ప్రతి ఏడూ రైతులు నష్టపోతూనే ఉన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా వేగవంతంగా కొనుగోళ్లు కొనసాగక పోవడంతో దళారులకు అమ్ముకునే పరిస్థితి నెలకొంది. ఇదే అదనుగా భావించి దళారులు వర్షాభావం వల్ల పంటకు తక్కువ ధర పెట్టి కొంటున్నారు.వర్షానికి తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేయాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.పంటను కోసేందుకు గతంలో ఎకరాకు ఒక గంట పట్టేది దీనికి టైర్ మెషిన్ తోనే పంట నూర్పిడి చేయించే వారు వర్షాల కారణంగా పంటపొలాల్లో నీరు చేరడంతో నేలకొరిగిన పంటను చైన్ మిషను ద్వారా కోసేందుకు ఏర్పాటు చేసుకొంటే ఎకరానికి మూడున్నర నుండి నాలుగు గంటల టైం పడుతుంది..గంటకు 2200చొప్పున మూడున్నర గంటలకు 8700రూపాయలు ఖర్చు అవుతున్నాయని రైతులు వాపోతున్నారు.

## దిగుబడిపై దిగులు

వరిపంట కోతలు ఈ నెల మొదటిలోనే ప్రారంభం అయ్యాయి.కొన్ని ప్రాంతాల్లో ప్రస్తుతంగింజ, పొట్టదశల్లో ఉంది. భారీ వర్షాలకు పంట నేలకొరగడం,నీటిలో పూర్తిగా మునిపోవడంతో దిగుబడులు తగ్గుతాయని కౌలు రైతులు ఆవేదన చెందుతున్నారు. నేలకొరిగిన పంట వల్ల దిగుబడి కూడా తగ్గుతుంది. వర్షాలు తగ్గకపోతే తమ పెట్టుబడి నీటి పాలవుతుందని, కౌలు ఎలా చెల్లించాలో అర్థం కావడంలేదని వారు ఆవేదన చెందుతున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024


## ఈతకని వెళ్లి ముగ్గురు కానరాని లోకాలకు

### శోకసముద్రములో కుటుంబికులు..







టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల ఒడ్డడ్ పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి. ఒడ్డడ్ పల్లి గ్రామానికి చెంది 5 గురు స్నేహితులు ఊరికి దగ్గరలోయున్న చెరువులో స్నానికి వెళ్లారు. స్నానం చేస్తుండగా నలుగురికి ఈతరాక, చెరువులోతుండడముతో నీటిలో మునిగి పోయారు 5 గురిలో ఒకరికి ఈతరావడముతో ఒకరిని రక్షించారు. మిగితా ముగ్గురు ఊపి రాడక నీటిలో మునిగి గల్లంతయ్యారని, ఈ విషయం తెలుసుకున్న కూటింబీకులు గజత గాళ్ళతో వెతిగించగా ముగ్గురి శవాలు లభించాయని, ఇందులో ఇద్దరు విద్యార్థులు ఇటీవల జరిగిన 10 వ, తరగతి పరీక్ష వ్రాశారని, ఒకరు ఇంటర్ పాసయ్యారని తెలియజేశారు. మృతి చెందిన విద్యార్థులు,మహేష్ 20 సం నరేష్ 18, తిరుపతి 17,లు కాగా మహేష్ అనే విద్యార్థి ఇంటర్ చదివి,దుబాయ్ దేశానికి బతుకు దెరుకోసం, ఈ రెండుముడు రోజులలో వెల్లాల్సి యున్నదని, స్థానికులు తెలిపారు. ఈ సంఘటనతో కుటుంబరోధనలు మిన్నంటా యి. దీనితో ఒడ్డడ్ పల్లి గ్రామంలో విశాదచాయాలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్‌లో చేరిన దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

కామారెడ్డి జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు పుర్ర బల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకార్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎంపీపీ గాల్ రెడ్డి, బద్ధం ఇంద్రకరణ్ రెడ్డి, నరసింహారెడ్డి,సుదర్శన్, భూమన్న తదితరులు పాల్గొన్నారు

## చిన్న గూడురు మండలంలో వాహన తనిఖీలు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో కేంద్ర బలగాలతో గ్రామ శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల పై కేసులు నమోదు చేశారు. అనంతరం ఎస్సై జే .ఝాన్సీ మాట్లాడుతూ రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా దృవికరనపత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. తనిఖీల్లో సిబ్బంది కిషన్,నరేష్, హైమ, తదితరులు పాల్గొన్నారు.



## బిసిలను అణగదొక్కుతున్న నేటి ప్రభుత్వాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏండ్లు గడుస్తునప్పటికీ బిసి లకు న్యాయంగా రావాల్సిన హక్కులు రాకుండా నేటి ప్రభుత్వాలు అణగదుకుతున్నాయని బిసి ఐక్యవేదిక వ్యవస్థాపక సభ్యులు కనుకుంట్ల మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాజేశం లు ఆరోపించారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా బిసి లను చైతన్యవంతం చేసేందుకు నిర్వహిస్తున్న బిసి చైతన్య యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బిసి ల హక్కుల సాధన కోసం, ఆ దిశగా బిసి లను చైతన్యవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన చైతన్య రథయాత్ర సోమవారం సాయంత్రం పట్టణ మార్కెట్ ప్రాంతానికి ప్రవేశిస్తుందని, ఈ సందర్భంగా నిర్వహించూ సభను విజయవంతం చేయాలన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే వంటి మహానీయులు సూచించిన విధంగా రాజ్యాంగంలో బిసి లకు రావాల్సిన హక్కులను పాలక ప్రభుత్వాలతో పోరాడి, సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. దేశంలో సింహ భాగమైన బిసి లు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగపరంగా అణచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిసి ల హక్కుల సాధనకై ప్రతి ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. చైతన్య సభకు ప్రముఖ ప్రొఫెసర్ యాదగిరి వంటి ప్రముఖులు హాజరవుతారని, ఈ ముగింపు యాత్రను విజయవంతం చేసేందుకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లకు చెందిన ప్రతి ఒక్కరు హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ సంఘాలకు చెందిన నాయకులు వాసాల శంకర్, బీధునూరి శంకర్, దాసరి ఎల్లారం, గసిగంటి మల్లయ్యలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు శ్రీరామోజు కొండయ్య, నామని ముత్తయ్య, పోలు శ్రీనివాస్, కడలి శ్రీనివాస్, జబల్పూరి నర్సోజి తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయాలని మహిళా పోరాటం

### భర్త ఇంటి ముందు బైఠాయింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





ప్రేమిస్తున్నానని నమ్మించి, పెళ్లి చేసుకుని, సుమారు సంవత్సరన్నర కాలం కాపురం చేసి, నేడు దళిత మహిళను మోసం చేసి, వేరే వివాహం చేసుకోవాలనుకుంటున్న యువకుని ఇంటిముందు, బాధిత దళిత మహిళా న్యాయపోరాడానికి దిగింది. శనివారం పట్టణంలోని లక్ష్మీ భవానీ కాలనీ లోని యువకుని ఇంటిముందు బైఠాయించి, తనకు న్యాయం చేయాలని కోరింది. బాధితురాలు జంబూరి శైలజ తెలిపిన వివరాల ప్రకారం, రామగుండం ఎన్టిపిసి లోని అన్నపూర్ణ కాలనీకి చెందిన దళిత మహిళ జంబూరి శైలజ కు ఫేస్ బుక్ ద్వారా పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగి ఆడెపు సాయికృష్ణ పరిచయమై, తను బంధువు అవుతానని చెప్పి, పరిచయం పెంచుకున్నాడు. శైలజ కు గతంలో వివాహం జరగగా, ఆమె భర్త కరోనాతో మరణించాడు. భర్త చనిపోయి దుఃఖంలో ఉన్న శైలజను సాయికృష్ణ ఓదారుస్తున్న క్రమంలో వారి మధ్య సన్నిహితం పెరిగి, ఒకరినొకరు ఇష్టపడి, ప్రేమించుకొని, అనంతరం పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకొని, ఆగస్టు 23 2022న వారి తల్లిదండ్రులకు తెలియకుండా రహస్యంగా వివాహం చేసుకున్నారు. సమయం చూసుకొని తన తల్లిదండులను ఒప్పించి, శైలజ ను కాపురానికి తీసుకెళ్తానని నమ్మబలికి, శైలజ తో రహస్యంగా రామగుండంలో సుమారు సంవత్సరం న్నర కాలంగా కాపురం సైతం చేశాడు. ఈ తరుణంలో శైలజా ను గత డిసెంబర్ మాసంలో సాయికృష్ణ పట్టణంలోని తన ఇంటికి సైతం తీసుకువచ్చి, వారం రోజులు తన ఇంట్లోనే పెట్టుకున్నాడు. అనంతరం శైలజ భర్త చనిపోవడంతో వచ్చిన 20 లక్షల రూపాయల డబ్బులు కావాలని సాయికృష్ణ కోరడంతో, తల్లిదండ్రులను ఒప్పించి కాపురానికి తనను తీసుకొని పోయిన అనంతరం డబ్బులు ఇస్తానని శైలజ నచ్చచెప్పింది. ఎంతకాలమైనా తల్లిదండ్రులను ఒప్పించి, శైలజ ను తీసుకుపోక పోవడం, గత మూడు నెలలుగా సాయి కృష్ణ తన ఫోన్ నెంబర్ మార్చి, శైలజ ను దూరంగా ఉంచడం జరిగింది. తను మోసపోయిన అని గ్రహించిన శైలజ న్యాయం చేయాలని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు సైతం నమోదు అయ్యింది. ఈ తరుణంలోనే సాయికృష్ణ కుటుంబ సభ్యులు అతనికి వేరే వివాహం చేయాలనుకుంటున్నారని తెలిసి, శనివారం శైలజ పట్టణానికి చేరుకొని, తనకు న్యాయం చేయాలని సాయి కృష్ణ ఇంటికి వెళ్లగా, సాయి కృష్ణ పలుమార్లు శైలజాను నీది మాదిగ కులం కావడంతో తన తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని, తన తల్లిదండ్రులకు ఇష్టం లేదని, నీతో కలిసి ఉండలేనని శైలజ కు తెగేసి చెప్పడం, అతని తల్లి ఆమెను ఇంట్లో నుండి వెళ్ళమని చెప్పడంతో న్యాయం చేయాలని సాయికృష్ణ ఇంటి ముందు శైలజ బైఠాయించింది. దీంతో సాయి కృష్ణ కుటుంబ సభ్యులు తమ ఇంటి ముందు గొడవ చేస్తుందని 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అదేవిధంగా కాలనీవాసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో శైలజ ఆందోళన విరమించింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం మాట్లాడుతూ, శైలజకు న్యాయం చెయ్యాలని, న్యాయం జరిగేంత వరకు ఆమెకు అండగా ఉంటామని అన్నారు. కుల దురాహంకాహారంతో దళిత మహిళను మోసం చేస్తున్న అడేపు సాయి కృష్ణ, అతని కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్రాగు నీటి బోరు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె శనివారం మండల పరిధిలోని ఉర్లు గొండ గ్రామం లో త్రాగు నీటి కోసం ఏర్పాటు చేసిన మంచినీటి బోరు ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు రాష్ట్ర బారి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో గ్రామంలో త్రాగు నీటి సమస్య లేకుండా పరిష్కారం అయిందని భవిష్యత్ లో గ్రామానికి ఎలాంటి సహాయం కావాల్సిన కోదాడ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారం తో మండలం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు ఎవరు అధైర్య పడొద్దని కోరారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య నాయకులు మామిడి వెంకటేశ్వర్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కూరగాయల సాగు మేలు

### సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె




శనివారం మోతె మండలంలో అధికంగా కూరగాయలు సాగు చేస్తున్న రావికుంటతండాలో కూరగాయలు సాగు చేసే రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత 60 సంత్సరాలుగా రసాయనాలు ఉపయోగించి కూరగాయలు సాగుచేస్తున్నామని, దీంతో రోగాలబారిన పడుతున్నామన్నారు. నేలలో భూసారం తగ్గి రైతులకు పెట్టుబడులు పెరుగుతున్నాయన్నారు. కాబట్టి ఇప్పటి నుండి మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. నేల సారం పెరగాలంటే పచ్చి రొట్ట ఎరువులు, పశువుల ఎరువు, ఆకులు, అలములు వంటి వ్యర్థ పదార్ధాలు వాడాలన్నారు. ఇంకా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వాడితే నేల సారం బాగా పెరుగుతుందన్నారు. అలాగే చీడ పీడల నివారణకు వేపాగింజల కషాయం, నీమస్త్రం, బ్రహ్మాస్త్రం, ఇంకా పలు రకాల ద్రావణాలు వాడితే సమర్ధవంతంగా నివారించవచన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మల్సూర్, రైతులు రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రామిశ్రా, భద్రాచలం ఎ ఎస్పీ, ట్రైనీ ఎస్పీలతో కలిసి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా ప్రతి పోలింగ్ కేంద్రాలలో, కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన కరెంటు, ర్యాంపులు, టాయిలెట్లు, త్రాగునీరు తదితర పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ సిబ్బంది క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల పై దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎన్నికలు సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, ఎ. ఆర్.ఓ లు, మాస్టర్ ట్రైనర్స్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## బెల్లయ్య నాయక్‌ను కలిసిన బోడ లక్ష్మణ్ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక సంస్థ రాష్ట్ర చైర్మన్గా ఎన్నికైన డాక్టర్ తేజవత్ బెల్లయ్య నాయక్ నీ హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుల భోకే ఇచ్చి శాలువాతో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ లక్ష్మణ్ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దర్శనం రామకృష్ణ, అంగోత్ చందూలాల్, గుగులోత్ నరేష్, గుగులోత్ శశి,భీమా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న పలు కుటుంబాలకు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు.పట్టణంలోని మూడవ జోన్ లో నివాసముంటున్న మేకల శ్రీనివాస్, ఠాగూర్ ప్రతాప్ సింగ్, కలువల శ్రీనివాస్ లు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఆర్థిక సమస్యలతో బాధపడుతుండగా, వారి నివాసంలో వారిని పరామర్శించి, ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024


# ఆరు గ్యారంటీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం

**తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదు**

**తెలంగాణలో బలమైన ప్రతిపక్షం ఉంది**

**పార్లమెంటు ఎన్నికల తర్వాత అసెంబ్లీని దద్దరిల్లేలా చేస్తాం**

**స్పష్టం చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

బిఆర్ఎస్ పార్టీని వీడి పన్నెండు మంది ఎమ్మెల్యేలు తుక్కుగూడ సభా వేదికగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు ముందు వరుసలో దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఉన్నారంటూ దుష్ప్రచారం చేశారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం ఉన్నదని బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తే లేదని పార్లమెంటు ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేలా అసెంబ్లీని దద్దరిల్లేలా చేస్తామని దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హెచ్చరించారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా వనస్థలిపురం డివిజన్ ఎం ఈ రెడ్డి గార్డెన్ లో శనివారం మనసురాబాద్, నాగోల్, హయత్ నగర్, వనస్థలిపురం, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ ల ప్రతినిధుల మల్కాజ్గిరి పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి ఫ్లై ఓవర్లు అండర్ పాస్ స్కై వేలు నిర్మించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో రెప్పపాటు కాలంలో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపో లేదని,ఎక్కడ మంచినీటి సమస్య తలెత్తలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే విద్యుత్ కోతలు మంచినీటి సమస్యలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. భారతదేశంలోనే ముప్పై ఆరు లక్షల ఓటర్లు కలిగిన అతి పెద్ద నియోజకవర్గం మల్కాజ్ గిరి అని, అలాంటి నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించే నాయకుడు ముఖ్యమని అలాంటి నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. రాజకీయంగా ఎలాంటి పదవులు దక్కకపోయినా ప్రజాసేవను విడిచిపెట్టలేదన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యనందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతంలో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి పదవి పొందిన సర్వే సత్యనారాయణ నియోజకవర్గానికి ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు.ఆ తరువాత రేవంత్ రెడ్డి వచ్చి చేసింది ఏమీ లేదని, ఇప్పుడు హుజురాబాద్ లో ప్రజలు ఓడించిన బిజెపి నాయకుడు ఈటెల రాజేందర్ నేను ప్రజలకు సేవ చేస్తానంటూ వస్తున్నాడని హుజురాబాద్ లో చల్లని రూపాయ మల్కాజిగిరిలో చెల్లుతుందా అంటూ విమర్శించారు. ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తికి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని తపన ఉంటుందని,వేరే ప్రాంత నుండి వచ్చిన వ్యక్తికి ఐదు సంవత్సరాలు గడిస్తే చాలని ఉంటుందన్నారు. ఈ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టడంలో మాజీ సీఎం కేసీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి పాత్ర కీలకమని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం రూపురేఖలు మార్చి అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లిన ఘనత దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి దక్కుతుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు నిధులు ఇచ్చి తెలంగాణకు మొండి చేయి చూపిందన్నారు. బిజెపి పార్టీలో ఉన్న ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తెలంగాణకు నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణను చేసిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందన్నారు. రేవంత్ రెడ్డి పైరవీలు చేసుకొని టిపిసిసి అధ్యక్షుడు పదవిని, తరువాత ముఖ్యమంత్రి పదవిని తెచ్చుకున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్,ఎగే మల్లేశం,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ గజ్జెల మధుసూదన్ రెడ్డి, అనంతుల రాజిరెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,జకిడి మల్లారెడ్డి, చిరంజీవి, చింతల రవి కుమార్, కడిక రెడ్డి అరవింద్ రెడ్డి, మహిళా నాయకురాలు రంగేశ్వరి, కొసనం ధనలక్ష్మి వెంకటరెడ్డి, లతా,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలి

**రాచకొండ సిపి తరుణ్ జోషి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నివాస గృహాలు పరిశ్రమలు పాఠశాలలో గోదాములు షాపింగ్ కాంప్లెక్స్ ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని రాచకొండ సిపి తరుణ్ జోషి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ శాఖ ద్వారా ఫైర్ సర్వీసెస్ వీక్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించడం జరుగుతుందని రాచకొండ సిపి తెలిపారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో విపత్తు నిర్వహణ అగ్నిమాపక శాఖ ఫైర్ సర్వీసెస్ వీక్ పోస్టర్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. సిపి తరుణ్ జోషి మాట్లాడుతూ అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి,హయత్ నగర్ ఫైర్ స్టేషన్ అధికారి, హయత్ నగర్ ఎల్బీనగర్ ఫైర్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రలో గురుకుల విద్యార్థినులు

**సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి**



టైమ్స్ అఫ్ వార్త, మందమర్రి:

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పిఎం శ్రీ స్కీం కింద ఎంపికైన పాఠశాలల విద్యార్థులను విజ్ఞాన సాంకేతిక విహారయాత్ర తీసుకువెళ్లే అవకాశం, విద్యార్థులకు సాంకేతిక అంశాలపై అవగాహన కలిగించే ఈ పథకాన్ని వినియోగించు కోవాలని జిల్లాలోని లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం లలిత కుమారి సూచించారు. విద్యార్థినులను రెండు విడతలుగా సైన్స్ ఎక్స్పోజర్ యాత్రలకు తీసుకువెళ్లినట్టు ఆమె వెల్లడించారు. ఈ మేరకు శనివారం విలేఖరుల సమావేశంలో ప్రిన్సిపాల్ లలిత కుమారి మాట్లాడుతూ, విజ్ఞాన సాంకేతిక విహార యాత్రలో భాగంగా మొదటి విడతగా ఏప్రిల్ 11న విద్యార్థులను తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. 8, 9వ తరగతి విద్యార్థినులను హైదరాబాద్ లోని బిర్లా ప్లానెటోరియం, బిర్లా సైన్స్ మ్యూజియం, బిర్లా మందిర్, జంతు ప్రదర్శనశాల, సచివాలయ భవనాలను, అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని, ట్యాంక్ బండ్ మీద ఉన్న మహనీయుల విగ్రహాలను సందర్శింపజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండవ విడతలో శనివారం వరంగల్, హనుమకొండలోని రీజినల్ సైన్స్ సెంటర్, భద్రకాళి దేవాలయం, పద్మాక్షి దేవాలయం, జంతు ప్రదర్శనశాల, వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి రామప్ప దేవాలయాన్ని సందర్శింప చేయడం జరిగిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం శ్రీ స్కీం కింద తమ పాఠశాల ఎంపిక కావడం వల్లనే, ఇట్టి విజ్ఞాన సాంకేతిక విహారయాత్రలకు తమ విద్యార్థులను తీసుకువెళ్లే అవకాశం కలిగిందని తెలియజేశారు.

# ఆరోగ్యశ్రీ పథకం ప్రజల ఆరోగ్యాన్ని రక్షిస్తుందా? లేక బక్షిస్తుందా?

**పది నెలలుగా చెల్లింపులు లేవు**

**ఆరోగ్యశ్రీ బిల్లుల పెండింగ్**


**ఆరోగ్యశ్రీ కార్డు చూపిస్తే పట్టించుకోని హాస్పిటల్ యజమాన్యం**

**ఆశలు పెట్టుకున్న ప్రజలకు నిరాశ**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

ఆరోగ్యశ్రీ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. 10 నెలలుగా బిల్లులు రావడం లేదని ఆస్పత్రుల వైద్యులు చికిత్స చేసేందుకు ససేమీరా అంటున్నారు. దీంతో వైద్యం అందక పేదలు ఇబ్బంది పడుతున్నారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకాన్ని 3 ప్రైవేట్ ఆస్పత్రుల ద్వారా అమలు చేస్తున్నారు. ఇందులో రెండు మెదక్ పట్టణానికి చెందినవి కాగా మరొకటి నర్సాపూర్ పట్టణానికి చెందినది. ఇవి కాకుండా రామాయంపేట, తూప్రాన్, మెదక్, నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రుల్లో సైతం ఆరోగ్య శ్రీ ద్వారా సేవలు అందిస్తున్నారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వసతులు లేని కారణంగా పెద్ద రోగం వచ్చిందంటే ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే వైద్యం చేయించుకునేందుకు రోగులు ముందుకువస్తున్నారు. అయితే నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేసేందుకు వైద్యులు నిరాకరిస్తున్నారు.

**రూ.1.20 కోట్ల పెండింగ్**




జిల్లాలోని 3 ప్రైవేట్ ఆస్పత్రుల ద్వారా 10 నెలలుగా జనరల్ సర్జరీలు, ఆర్థోపెడిక్, కిడ్నీ సంబంధిత వ్యాధులు, గుండె, తదితర సర్జరీలు మొత్తం 356 చేశారు. ఇందుకు గానూ ఈ మూడు ఆస్పత్రులకు ప్రభుత్వం సుమారు రూ.1.20 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం వీటిని సకాలంలో చెల్లించకపోవడంతో సదరు ఆస్పత్రుల వైద్యులు ఆరోగ్యశ్రీ ద్వారా రోగులకు శస్త్ర చికిత్స చేసేందుకు ముందుకురావడం లేదు. ప్రశ్నిస్తే నెలల తరబడి బిల్లులు రాకుంటే ఆస్పత్రి నిర్వహణ ఎలా నడుస్తుందని సమాధానం ఇస్తున్నారు. అయితే రాజకీయ నాయకులు సిఫారసు చేస్తే మాత్రం చికిత్స చేస్తునట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కో పేషెంట్కు రూ.5 లక్షల వరకు చికిత్స అందించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దానిని రూ.10 లక్షలకు పెంచింది. అయితే ఆస్పత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది.

# జలియన్ వాలా బాగ్ మృతులకు ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో అత్యంత దురదృష్టకరమైన ఘటన అయినటువంటి జలియన్ వాలాబాగ్ సంఘటనలో మృతి చెందిన మృతులకు పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్ ఆయన సతీమణి రాణి పిహ్వాల్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1919 ఏప్రిల్ 13 న అమృత్సర్ పట్టణంలోని జలియన్ వాలాబాగ్ తోటలో వైశాఖ పర్వదినాన స్వతంత్ర ఉద్యమంపై సమావేశమై రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ క్రమంలో నిరాయుధులైన స్త్రీ పురుషులు పిల్లలపై జనరల్ డయ్యర్ సారాధ్యంలోని బ్రిటిష్ సైనికులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. 1650 రౌండ్ల కాల్పులు పదినిమిషాల పాటు కాల్పులు కొనసాగించారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ దుర్ఘటనలో 379 మంది మరణించారు. ఇతర గణాంకాల ప్రకారం వెయ్యి మందికి పైగా మరణించగా 2000 మంది పైగా గాయపడ్డారని వివరించారు. దేశానికి స్వతంత్రం సాధించాలని ఎంతోమంది మహానుభావులు తమ మానప్రాణాలను లెక్కచేయకుండా నిర్బంధాలకు ఎదురెళ్లి పోరాటం చేశారని, దేశం స్వతంత్ర ఉద్యమ సంగ్రామం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు.



# తొలకరి జల్లులు.. పులకించిన జనం.

**ఆనందంగా ఆటలాడుకుంటున్న పిల్లలు**


టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



తొలకరి వర్షపు జల్లులు కురియడంతో ప్రజలు పులకించిపోయారు. మెదక్ జిల్లా నిజాంపేట్ మండలంలో మూడు రోజుల క్రితం అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం మధ్యాహ్నం వరకు ఎండ తీవ్ర ఎక్కువగా ఉండగా.. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడి దాదాపు అరగంట పాటు మోస్తరు వర్షం కురిసింది. దాంతో ఎండల నుంచి జనాలకు కాస్త ఉపశమనం కలిగింది. అయితే, భారీ వర్షం కురిస్తే బాగుండని రైతులు వరుణ దేవుడిని వేడుకున్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చింతకింది ఉష**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,రాజ్యాంగ శిల్పి, భారతరత్న డాక్టర్,బిఆర్ అంబేద్కర్ జయంతి.ఆయన చిన్నతనం నుంచి అంటరానితనాన్ని అనుభవించి ఉన్నత స్థాయికి ఎదిగి భారతదేశానికి ప్రాణ దీపం అయినటువంటి భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహోన్నత వ్యక్తి. భారతదేశంలో18పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతోపాటు భారత ప్రజలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్.ఆయన భారత రాజ్యాంగాన్ని వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని నిర్మించారు.అటువంటి మహానుభావుడు భారతదేశంలో జన్మించడం మనందరికీ గర్వకారణం అని ఆమె కొనియాడారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024



# రైతులను మోసం చేయొద్దు గిట్టుబాటు ధర కల్పించాలి

**అధికారులకు కమిషన్ దారులకు మందుల సామేల్ సూచన**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో మార్కెట్ యార్డ్ లోని ధాన్యం గత మూడు రోజులు సెలవు దినాలు రావడంతో ఒకేసారి శనివారం మార్కెట్ ను ప్రారంభించగా భారీగా ధాన్యం ట్రాక్టర్లు రావడంతో తిరుమలగిరి మార్కెట్ యార్డ్ నుండి రెండు కిలోమీటర్ల దూరం వరకు రెండు ప్రక్కల తిరుమలగిరి మార్కెట్ ను ధాన్యం ట్రాక్టర్లతో నిండిపోవడం జరిగింది రైతులు ధాన్యం పోసుకోవడానికి కూడా జాగ లేకుండా ఉండడంతో రైతులు నిరసన వ్యక్తం చేశారు,ఈ గందరగోళాన్ని ఒకేసారి పెద్ద మొత్తంలో ధాన్యం రాశులు రావడం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం లోని మెయిన్ సెంటర్ మొత్తం ధాన్యం ట్రాక్టర్లతో ఇరుపక్కల నిలవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుందని మార్కెట్ వచ్చిన రైతులు కొంతమంది తుంగతుర్తి శాసన సభ్యులను ఫోన్ చేసి అడగడం మాకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం మార్కెట్లో పోయడానికి స్థలం లేక పోవడం ఇంకా కొంతమంది రైతులకు ట్రాక్టర్లను ధాన్యం తీసుకురావడానికి టోకెన్లు ఇచ్చారు కానీ చాలామందికి ఇవ్వ లేదని భారీ ఎత్తున ధాన్యం టా క్టర్లు రావడంతో ఉక్కిరిబిక్కిన అధికారులు, వ్యాపారస్తులు కూడా ధాన్యం రాశులను చూసు కోలేక పోవడం సీక్రెట్ టెండర్ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాల నుండి నడిపే యడం జరుగుతుంది. మార్కెట్ అధికారులు వాటిని ఆరబెట్టిన ధాన్యానికి గ్రేడ్ ధరను ప్రకటించడం జరుగుతుందన్నారు . మాచర్ల లేని ధాన్యానికి తక్కువ ధర గ్రేడు తక్కువగా ఉండడంతో అలా పలుకుతుందన్నారు.ఈ విధంగా ధాన్యం రాశులు ఎక్కువ రావడం ఒకేసారి తిరుమలగిరి మార్కెట్ కు 60 వేల బస్తా అంచనా వచ్చిందని అధికారులు తెలపడంతో వాటిని రెండు మూడు రోజులలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర పలికేటట్టు రెండువేల కు తగ్గకుండా ధరలు రైతులకు ఇవ్వాలని అధికారులకు సూచించారు. తక్షణమే జిల్లా అధికారులకు కూడా తుంగతుర్తి శాసనసభ్యులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని వారికి సౌకర్యాలు అన్ని కల్పించాలని మార్కెట్కు వచ్చిన రైతులకు త్రాగునీటి సమస్య లేకుండా వారి ధాన్యం రాశులపై పట్టాలు కప్పే విధంగా వారికి అందుబాటులో ఉంచాలని గత రెండు రోజుల నుండి వర్షం వచ్చే ప్రభావం ఉన్నదని రైతులు ఆదిలాబాద్ల వరి కోత మిషన్లతో ధాన్యాలను ట్రాక్టర్ల పై తీసుకొని డైరెక్ట్ గా మార్కెట్ కు తరలిస్తున్నారని ప్రతి మండలంలోని ఐకెపి కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని శుభ్రం చేయకుండా ఆరబెట్టకుండా మార్కెట్కు తీసుకురావడంతో ఒక క్వింటా ధాన్యానికి 1800 నుండి 1900 రూపాయల వరకు పలుకుతుందన్నారు కావున రైతులు గ్రహించి ప్రతిరోజు మార్కెట్లో టోకెన్ సిస్టం ప్రకారం 2000 మంది రైతులకు మాత్రమే ధాన్యం పోసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు అదేవిధంగా కమిషన్ దారులు ఖరీదార్లు కూడా ధాన్యం రాశులను రైతులను కనిపెట్టి ధరలు పెంచాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు మార్కెట్ అధికారులు కమిషన్ దారులు ఖరీదారులు పలు మండలాల రైతులు పాల్గొన్నారు.

# నన్ను ఎదుర్కొనే సత్తా లేక ఫోన్ టాపింగ్ కేసులంటూ కథలు చెబుతున్నారు

**మెదక్ బిఆర్ఎస్ ఎంపీ వెంకట్రామిరెడ్డి ఆరోపణ**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



శనివారం మీడియాతో మాట్లాడుతూ... గత ఎన్నికల్లో పోటీ కూడా చేయని తనను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉన్నట్టు కథలు అల్లి ప్రచారం చేయడం బట్ట కాల్చి మీద వేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఓటమి తప్పదని గ్రహించి రెండు పార్టీలు చేతులు కలిపి తనను ఓడించాలని దుష్ట పన్నాగం పన్నుతున్నాయన్నారు. సిద్ధాంతాలు, విలువలు గాలికి వదిలి ప్రజల్ని మభ్యపెట్టే స్థాయికి దిగజారాయన్నారు. 'నన్ను రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక మీడియాకు లీకులు ఇచ్చి, తప్పుడు వార్తలు రాయించి లబ్ధి పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నిస్తున్న తీరు సిగ్గు చేటు" అని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ వెంకట్రామ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా, కలెక్టర్గా ప్రజలకు నిజాయతీగా సేవలు అందించానని చెప్పుకొచ్చారు. ప్రజా సేవకుడిగా ఇంకా ఎక్కువ సేవలు అందించడానికి ప్రత్యక్ష రాజకీయంలోకి వచ్చానని వెల్లడించారు. పేద విద్యార్థులకు విద్య అందించేందుకు, స్కిల్ డెవలపమెంట్ కార్యక్రమాల కోసం వంద కోట్లతో పీవీఆర్ ట్రస్ట్ ఏర్పాటు ప్రకటించానని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్ నిర్మించి సేవలు అందిస్తా అని మాట ఇచ్చానన్నారు. తాను ఓట్ల కోసం అబద్ధాలు చెప్పే వ్యక్తిని కాదని... నీచ రాజకీయాలు చేసే వ్యక్తిని కాదన్నారు. ఈ విషయం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలందరికీ తెలిసిందే అని చెప్పుకొచ్చారు. ప్రజల అభిమానం మెండుగా ఉన్న తనపై విమర్శలు చేయడానికి ఎలాంటి అవకాశం లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నాయని.. తన మనో స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు తన వైపే ఉన్నారన్నారు. ఇప్పటికైనా తప్పుడు వార్తల పుకార్లు వ్యాప్తి చేయడం మాని విధానాలు సిద్ధాంతాల పరంగా ఎన్నికల్లో తలపడదామని మెదక్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు నియోజకవర్గ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు వెంకట్రామరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు ఆందోళనలో రైతులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ యాసాంగిచ్చితంలో కొన్ని రోజులు ఎండలతో భరించామని ఇప్పుడు పంటలు చేతికి వచ్చినంక వర్షాలు పడటం తో ఆరబోసిన ధాన్యం కుప్పలు తడుస్తూ ఉన్నాయి. అయినా కూడా యాసంగి సీజన్ వారి ధాన్యం కోతలు ప్రారంభం కాగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించాలి. కానీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతున్నారు.

# రెచ్చిపోతున్న ఇసుక మాఫియా దారులు.. టాస్క్ ఫోర్స్ పోలీసులపై దాడి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామ కొంగోడు శివారులోని హల్దివాగులో గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక దందా చేసేవారు మాఫియాగా ఏర్పడి గత కొన్ని రోజుల నుండి ఎవరికి తెలియకుండా రాత్రి సమయాల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న టాస్క్ ఫోర్స్ సిఐ తిరుమలేష్ ఆధ్వర్యంలో వారిని పట్టుకోవడానికి వెళ్లగా వారిలో కొంతమంది ఇసుక మాఫియా దళారులు పోలీసులపై దాడి చేసినట్లు సీఐ పేర్కొన్నారు దాడి చేసిన వారిని గుర్తించి నా వారిలో రాజు, నవీన్, మరికొందరు పై కొల్చారం పీఎస్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు

# కుటుంబ కలహాలతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ ప్రతినిధి చేగుంట



మెదక్ జిల్లా చేగుంట మండలం పరిధిలోగల రెడ్డిపల్లి కాలనీలో జబ్బాపురం గ్రామనీకి చెందిన పల్లపు బాలయ్య వయసు 37 కుటుంబ కలహాలు నేపథ్యంతోఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ యువకునికిరెడ్డిపల్లి కాలనీకి చెందిన మమతతో పదేల క్రితం వివాహం జరగగా ఈ మధ్యనుండే కుటుంబంలో కలహాలు మొదలయ్యాయి.బాలయ్య కూడా అక్కడే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. కుటుంబ విషయంలో జీవితంపై విరక్తి పెంచుకున్న బాలయ్యఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

# గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- 12మంది విద్యార్థులకు అస్వస్థత
- సత్వర చికిత్స అందించడంలో విఫలమైన గురుకుల పాఠశాల సిబ్బంది.
- ప్రాణాపాయ స్థితిలో చేరుకున్న ఇద్దరు విద్యార్థులను హైదరాబాద్కు తరలింపు.. మెరికల్, రెయిన్ బో ఆసుపత్రిలో వెంటిలేటర్పై చికిత్స..
- 9 మంది విద్యార్థులు భువనగిరి ఏరియా ఆసుపత్రిలో చికిత్స
- 48 గంటలైనా పట్టించుకోని విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ అధికారుల వ్యవహార శైలిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలి
- విద్యార్థులందరూ 5,6, 7, 8 ,9 తరగతుల్లో చదువుతున్న విద్యార్థులే.
- భయభ్రాంతుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు
- పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్









టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా

మారుమూల ప్రాంతాల్లోని హరిజన గిరిజన వెనుకబడిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వాలు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. పాఠశాలలోనే విద్యార్థులతో పాటు ప్రభుత్వ సిబ్బంది వారితోనే ఉంటూ వారి యోగక్షేమాలను చేసుకోవాల్సి ఉంటుంది. కానీ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని చివర్లో గత దశాబ్ద ఏర్పాటుచేసిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సుమారు 450 విద్యార్థులు విద్య వస్తుంటారు. ప్రిన్సిపాల్ కం వార్డెన్ పిల్లలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజన సదుపాయాలను సవంకూర్చాల్సి ఉంటుంది. అదేవిధంగా పారిశుద్ధ్య వాతావరణంలో గురుకుల పాఠశాల లను ఉంచాల్సిన బాధ్యత గురుకుల పాఠశాల సిబ్బందిపై ఉంటుంది. శుక్రవారం నుండి భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కలకలం లేపినప్పటికీ సిబ్బంది అక్కడికక్కడే ప్రథమ చికిత్స చేస్తూ బయటికి పోకుండా జాగ్రత్త పడ్డారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, సి పి ఐ ఎం అభ్యర్థి ఎండి జాంగిర్ లు వారి అనసర రుద్రంతో గురుకుల పాఠశాల కెళ్ళి వాట్సప్ చేయగా, శనివారం ఉదయం విషతుల్య ఆహారం విద్యార్థులు సేకరించడంతో ఫుడ్ పాయిజన్ కి గురయ్యారని వారి దృష్టికి వచ్చిందని తెలిపారు, ముందుగా ఈ విషయాన్ని గురుకుల పాఠశాల సిబ్బంది తేలికగా తీసుకోనీ తీవ్ర వాంతులు విరోచనాలతో సతమతమవుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్న విద్యార్థులను ఏరియా ఆసుపత్రికి ఎట్టకేలకు తరలించి మెరుగని చికిత్స అందించేందుకు విఫలమైనట్లు తెలిసింది. భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించిన విద్యార్థులలో ఇద్దరు పరిస్థితి విషమించడంతో హుటాహుటిన హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ 48 గంటల నుండి చికిత్స పొందుతున్న విద్యార్థులు విద్యార్థులను రెయిన్బో ఆసుపత్రికి తరలిస్తున్నట్లు అక్కడి ఆసుపత్రి డాక్టర్లు పరామర్శించేదుకు వెళ్లిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి గురుకుల పాఠశాల ప్రాంగణానికి సందర్శించిన భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, జిల్లా బిజెపి అధ్యక్షులతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు తీవ్రమైన లోపాలను గుర్తించారు. సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణం లో, వంట గదిలో సమీపాలలో పందులు స్వేర విహారం చేస్తుంటాయని ఆరోపించారు. నిత్యం విద్యార్థులకు అందించే అన్న పానీయాలు నాణ్యత ప్రమాణాలు ఉండవని వారన్నారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురికాగానే పాఠశాల సిబ్బంది వెంటనే బోండిది ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం కృషి చేయాల్సి ఉండేదని నాయకులు ఆరోపించారు. ఫుడ్ పాయిజన్ కలకలని సిబ్బంది లైటు గా తీసుకోవడంతో మరుసటి రోజు తీవ్ర అస్వస్థకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు తల్లిదండ్రులు ఆందోళనకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. జిల్లా యంత్రాంగం ఆగ మేఘాల మీద గురుకుల పాఠశాల సందర్శించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థులకు సత్వరమే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కనీసం పట్టించుకోవడంతో ఇద్దరు విద్యార్థుల పరిస్థితి ప్రాణాపాయ స్థితికి చేరుకోగానే డాక్టర్లు హైదరాబాదులోని మెరికల్ ఆస్పత్రిలో చేర్పించారు, 48 గంటలు అయినప్పుడు కూడా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో హైదరాబాదులోని రెయిన్బో ఆస్పత్రికి తరలించినట్లు భువనగిరి ఏరియా ఆసుపత్రి అధికారులు రాజకీయ నాయకులతో తెలిపారు. వెతుకుని నెలల క్రితం బాలికల గురుకుల పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న 10వ తరగతి ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం మరువక ముందే ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ఉండదు పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సంఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అంతేగాక మట్టగది లో పందులు స్వేర విహారం చేస్తుంటాయని, వారికి అందించే అన్న పానీయాలు లలో నాణ్యత ప్రమాణాలు అసలే ఉండవని ఆరోపించారు. పిల్లలకు అందించే మెనూ అధ్వానంగా ఉందని వారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడే భాషకు పరిపాలన ఫుడ్ పాయిజన్ సంఘటనలతో వెంటిలేటర్ చికిత్స పొందుతున్నట్లు ఉందని మాజీ ఎంపీ భూర నరసయ్య గౌడ్ ఆరోపించారు. మాటిమాటికి పాలనపై దృష్టి సారించకుండా, నాయకులను తొక్కుతా, పిండుతా పేగులను మెడలో వేసుకుంటా అను పంచ్ డైలాగు ప్రజలకు అందించే పరిపాలనపై సంబరం ఉండదని ఆయన విమర్శించారు. ఇటీవల జనగామలో కూడా ఘోరమైన ఫుడ్ పాయిజన్ సంఘటన వెలుగు చూసిందన్నారు. నిత్యం నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తే రాష్ట్ర ప్రజలు తిరగబడే రోజులు సమీపంలో ఉన్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గడ్డి కర్వబోతున్నారని బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. యధా ముఖ్యమంత్రి తదా అధికారుల వ్యవహార శైలి ఉందని ఆయన వివరించారు. ఫుట్ పాయిజన్ కు గురైన ప్రతి విద్యార్థికి అత్యాధునిక చికిత్సల నుంచి వారి ప్రాణాలను కాపాడాలని పరామర్శించిన నాయకులందరూ డిమాండ్ చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
14-04-2024


# ఓల్డ్ టోల్ ప్లాజా చెక్‌పోస్ట్ వద్ద 4.50 లక్షలు సీజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పెద్ద శంకరాపేట మండలం కొత్తపల్లి పాత ఓల్డ్ టోల్ ప్లాజా సమీపంలోని చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ వాహనాల తనిఖీలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహనంలో రూపాయలు 4.50 లక్షలు నగదును పోలీసులు పట్టుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన పేరయ్య హైదరాబాద్ వెళుతున్నంగా తనకి చేయగా ఈ నగదు పట్టుబడింది అని అల్లాదుర్గం సీఐ రేణుక రెడ్డి.ఎస్ఐ శంకర్ తెలిపారు సంబంధిత నగదును సీజ్ చేసి డిజిసి సంగారెడ్డికీ పంపుతున్నట్టు చెప్పారు

# చండికాంబ ఆలయంలో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా శివంపేట మండలం చండింలో అర్ధరాత్రి దొంగలు రెచ్చిపోయారు. గ్రామంలోని చండికాంబ ఆలయం తాళం పగలగొట్టి ఆలయంలోకి చొరబడిన దొంగలు అమ్మవారికి ఉన్న 50 తు లాల వెండి కిరీటం శూలం,ఉండి దొంగలించారు . ఉదయం దేవాలయానికి చెందిన స్థానికులు చోరీ విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు

# నిజాంపేట మండలంలో బి ఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు శనివారం నిజాంపేట్ మండల ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలోముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంట తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ,మరియు బిజెపి పార్టీ, ప్రజలకు అబద్ధాలు చెబుతూ మభ్యపెడుతున్నారనిఅన్నారు. మన టిఆర్ఎస్ కార్యకర్తలు ఒక శక్తిగా పనిచేసి మన పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డిని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలు తెలంగాణకు చేసింది ఏమి లేదని కెసిఆర్ ఆధ్వర్యంలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని అందరం సమిష్టిగా కృషి చేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని తెలిపారు

# శ్రీ సీతా రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ..



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం రఘుపతి గుట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేటి నుండి 18 తారీకు వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈరోజు శనివారం మొదటి రోజు గ్రామంలోవిగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని వాడవాడల్లా డప్పు చప్పులతో తిప్పుతూ ఊరేగింపు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.1500కోట్ల వడ్ల కుంభకోణం..

- రేవంత్ సర్కార్ అవినీతికి పరాకాష్ట
- ధన సేకరణ పై ఉన్న ఆసక్తి ధాన్య సేకరణ పై లేదు
- ధాన్యం కుంభకోణం పై బీజేపీ సైలెంట్
- కాంగ్రెస్, బీజేపీ రెండూ తొడుదొంగలే
- తెలంగాణ నెత్తిపై కాంగ్రెస్ అవినీతి కత్తి
- డబుల్ 'ఆర్' ట్యాక్స్ లో ఫస్ట్
- అది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ కాదు.. ఇండియన్ నేషనల్ కర్ప్షన్ పార్టీ
- మోడీది ఈడీయిజం - రేవంత్ రెడ్డిది రౌడీయిజం
- తెలంగాణలో అప్రకటిత ఎమర్జెన్సీ
- కాంగ్రెస్ అవినీతి పై ఈడీ, ఐటీ లకు పిర్యాదు చేస్తా
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1500కోట్ల వడ్ల కుంభకోణానికి పాల్పడిందని ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్ లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ అవినీతి పై ఈడీ, ఐటీ లకు పిర్యాదు చేస్తానని వెల్లడించారు. గోదాముల్లో నిలువ ఉన్న ధాన్యాన్ని గ్లోబల్ టెండర్లు పిలిచి రూ. 1600కు చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మిందన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రూ. 1450 కోట్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకు 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కార్తీక దీపం సీరియల్ మాదిరిగా కాంగ్రెస్ పార్టీ హామీల అమలును సాగదీస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్ ల పాలన కాదు, స్కాం ల పాలన అని అన్నారు. ఇకపోతే వడ్ల కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం కమీషన్ కింద డబ్బులు ఇస్తుంది, ఇచ్చిన డబ్బులు ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయో ఆధారాలు ఉన్నాయని, ధాన్యం కుంభకోణంలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు సైలెంట్ మోడ్ లోకి వెళ్లారంటే వారికి కూడా ముడుపులు ముట్టినట్టు అనుమానం వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో బిజెపి నాయకులు చేతులు కలిపారన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు రెండూ తోడు దొంగలే నని, అందుకే వాళ్ళు ఏం మాట్లాడం లేదన్నారు. ఇప్పుడు జరిగిన అవినీతిలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని దర్యాప్తు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ధాన్యం కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, జూపల్లి కృష్ణారావు వాటా ఎంతో చెప్పాలన్నారు. బిజెపికి బిఆర్ఎస్ 'బి'టీమ్ కాదు, 'బి' టీమ్ అయితే బిజెపి నాయకులను ఎందుకు ఓడిస్తాం అన్నారు. నేను ఏం మాట్లాడినా నా పై కేసులు పెడుతున్నారని, అప్రజాస్వామిక ప్రభుత్వం నడుస్తుందని, కేంద్రంలో ఈడి ట్యాపింగ్ ప్రభుత్వం నడుస్తుందని, రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ ప్రభుత్వం నడుస్తుందని, రాష్ట్రంలో ధాన్యం సేకరణ కంటే ఢిల్లీకి పంపేందుకు ధన సేకరణ ఎక్కువ నడుస్తోందన్నారు. ఇళ్లు కట్టుకుందామంటే ఇల్లుకి పర్మిషన్ ఇవ్వడం లేదని, డబ్బులు ఇస్తేనే పర్మిషన్, ఇచ్చిన డబ్బులను ఢిల్లీకి చేరవేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకపోతే రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, రుణమాఫీ, రూ.15 వేల పెట్టుబడి గోవిందా, కేసీఆర్ 7429 ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెడితే ఈ ప్రభుత్వం 4వేల కేంద్రాలు కూడా పెట్టలేదన్నారు. తులం బంగారం ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మహిళలను మోసం చేస్తున్నారన్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి ఉద్దెర ముఖ్యమంత్రి అని, పథకాలు ఉంటాయి కానీ నిధులు ఉండవన్నారు. చంద్రబాబు నాయుడు, భీమవరం అల్లుడు దగ్గరే సీఎం రేవంత్ రెడ్డి రిమోట్ ఉన్నదన్నారు. వేలకోట్ల రూపాయల అక్రమంగా సంపాదించుకున్న కోడిగుడ్ల రంజిత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ చేసుకోని టికెట్ ఇచ్చారన్నారు. విశ్వాసఘాతకులు రంజిత్ రెడ్డీ, కడియం శ్రీహరి లాంటి వాళ్ళు కోళ్ళకు సూదులు ఇచ్చే డాక్టర్ రంజిత్ రెడ్డిది చేవెళ్లనే కాదన్నారు. కవిత జైలుకు పోతుంటే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన నా కొడుకు రంజిత్ రెడ్డి పార్టీ మారిన ఎమ్మెల్యేల ఇంటి దగ్గర చావు డప్పు కొడుతాం అని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారీ బీఆర్ఎస్ పార్టీ 17కు 17స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నన్ను కాంగ్రెస్ పార్టీ వేధిస్తున్నదని, నా మీదా 7 కేసులు పెట్టారని, నన్ను బెదిరించి నా ఇల్లు కూలగొట్టి కరెంట్ కట్ చేశారన్నారు. మోడీది ఈడీయిజం - రేవంత్ రెడ్డిది రౌడీయిజం అని ఆరోపించారు. నచ్చితే జేబులో, నచ్చకుంటే జైలులో అని వ్యంగ్యంగా అన్నారు. రేవంత్ సర్కార్ అవినీతికి పరాకాష్ట కాంగ్రెస్ హస్తం అవినీతిపై నేస్తం అని ఆయన మండిపడ్డారు. తెలంగాణ నెత్తిపై కాంగ్రెస్ అవినీతి కత్తి వేలాడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ 'ఆర్' (రాహుల్ - రేవంత్ రెడ్డి) ట్యాక్స్ వసూళ్ళలో ఫస్ట్ ఉన్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో లాస్ట్ ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎపుడైనా ఇలా జరిగిందా రైతులు ఆలోచించాలన్నారు. నిరుద్యోగులను, ఉద్యోగులను, మహిళలను అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. పార్లమెంటులో బీ ఆర్ ఎస్ ఎంపీ లుంటేనే తెలంగాణకు భరోసా అని తెలంగాణ హక్కుల గురించి ఢిల్లీలో గళమెత్తేది బీఆర్ఎస్ మాత్రమే అని, బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఉద్ధరించింది ఏమీ లేదన్నారు. నలుగురు ఎంపీ లు బీజేపీ నుంచి గెలిచినా నయా పైసా పని చేయలేదని, ఢిల్లీకి వెళ్ళాల్సింది గులాబీ జెండా.. గులాం ల జెండాలు కాదు అని జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ మద్యం కేసులో కవిత నుంచి సీబీఐ ఆరా

(మొదటి పేజీ తరువాయి)..

కోర్టు ఆదేశాల ప్రకారం తొలుత ఆమెకు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించింది. అనంతరం ఉదయం 10 గంటల తరువాత ఆమెను విచారణ గదికి తీసుకెళ్లారు. మౌఖికంగా, లిఖితపూర్వకంగా సీసీటీవీ పర్యవేక్షణలో కవితను విచారించారు. లిక్కర్ పాలసీ రూపకల్పన, పాలసీ అమలు, ఆమ్ ఆద్మీ పార్టీకి రూ. 100 కోట్ల ముడుపులు, సౌత్ గ్రూప్ నుంచి డబ్బు సమకూర్చడం, సహ నిందితులు, అప్రూవర్లుగా మారిన వారు ఇచ్చిన వాంగ్మూలాలు, వాట్సాప్ చాట్స్, ఇతర ఆధారాలపై కవితను ప్రశ్నించారు. ముఖ్యంగా కవిత సన్నిహితుడు అభిషేక్ బోయిన పల్లి, మాజీ సీఏ బుచ్చిబాబు, ఇండో స్పిరిట్ లో కవిత బినామీగా ఆరోపిస్తోన్న అరుణ్ రామ చంద్ర పిళ్లై, శరత్ చంద్రా రెడ్డి స్టేట్‌మెంట్లపై ఆరా తీశారు. అలాగే అప్రూవర్లుగా మారిన వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆయన కుమారుడు రాఘవ రెడ్డి, దినేశ్ అరోరాల వాంగ్మూలాలపై ప్రశ్నించింది. ప్రధానంగా బుచ్చిబాబు ఫోన్లో దొరికిన వాట్సాప్ చాట్స్, ఫోన్ కాల్స్, ఇతర ఆధారాల ముందు పెట్టుకొని క్రాస్ ఎగ్జామిన్ చేశారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఢిల్లీ, హైదరాబాద్ లోని పలు హౌటల్స్ లో జరిగిన సమావేశాల ఫోటో గ్రాఫ్స్ పై కవిత స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. కాగా, ఈనెల 11న తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను సీబీఐ అరెస్ట్ చేసింది. 12న ఆమెను రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపర్చగా%%% కవిత విచారణకు సహకరించడం లేనందున, మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. అయితే ఈ వాదనలతో ఏకీభవించిన కోర్టు%%% కేవలం కవితను మూడు రోజుల కస్టడీకి ఇచ్చేందుకు అనుమతించింది. తిరిగి ఈ నెల 15న ఉదయం 10 గంటలకు కవితను కోర్టు ముందు ప్రవేశపెట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే, గత నెల 15న లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు.

## కేజ్రీవాల్ టార్గెట్ గా ప్రశ్నలు

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ టార్గెట్ గా కవితను విచారిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన కేజ్రీవాల్ డైరెక్షన్ లో జరిగితే సౌత్ గ్రూప్ నుంచి కవిత కీ రోల్ పోషించినట్టు దర్యాప్తు సంస్థలు చార్జ్‌షీట్ లో ప్రస్తావించాయి. అందువల్ల ఈ నేతలిద్దరి మధ్య లిక్కర్ పాలసీ లింకులపై స్పెషల్ ఫోకస్ చేసింది. ఇదే సందర్భంలో అప్రూవర్ గా మారిన మాగుంట శ్రీనివాసులరెడ్డి ఏకంగా కేజ్రీవాల్ ను కలిసి పాలసీ పై ఆసక్తి చూపినట్టు సీబీఐ పేర్కొంది. పాలసీపై కవితను కలవాలని కేజ్రీవాల్ సూచించినట్టు అందులో పేర్కొంది. దీంతో కేజ్రీవాల్, కవితల మధ్య పాలసీ రూపకల్పనపై చర్చ జరిగినట్టు ఆరోపిస్తోంది. అయితే కేజ్రీవాల్, కవితలు జోక్యం చేసుకున్నట్టు అయినట్లు కీలకమైన ఆధారాలను మాత్రం దర్యాప్తు సంస్థలు సేకరించలేకపోయాయి. అలాగే చేతులు మారిన రూ. 100 కోట్ల హవాల డబ్బు ఎక్కడిది, ఎక్కడికి పోయాయి అనే విషయలోనూ స్పష్టత రాలేదు. దీంతో తొలుత కవితను సాక్షిగా చూపిన దర్యాప్తు సంస్థలు ఈ కేసులో అప్రూవర్లు, సహ నిందితుల స్టేట్‌మెంట్లు, వారి ఫోన్లలో లభ్యమైన వాట్సాప్ చాట్ ల ఆధారంగా




కవితను నిందితు రాలిగా చూపిస్తున్నాయి. అయితే, ఈడి 10 రోజుల కస్టడీ, ప్రస్తుత సీబీఐ కస్టడీలోనూ కవిత గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్లకే కట్టుబడి ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ కేసులో తనకు సంబంధం లేదని, పలు విషయాలను మరిచిపోయానని, తెలియదనే సమాధానం ఇచ్చారు.

## కవితను కలిసిన భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు

సీబీఐ కస్టడీలో ఉన్న కవితను తొలి రోజు భర్త అనిల్, న్యాయవాది మోహిత్ రావు, పీఎ శరత్ లు కలిసారు. కస్టడీలో ఉన్న సమయంలో ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య కవితను కలిసేందుకు వీరికి కోర్టు అనుమతించింది. తొలుత అరగంట న్యాయవాది కవితను కలిసేందుకు అనుమతి ఇచ్చింది. మరో 15 నిమిషాలు కుటుంబ సభ్యులు కలవొచ్చని ఆదేశాల్లో పేర్కొంది. దీంతో శనివారం సాయంత్రం 5:50 గంటలకు భర్త అనిల్, మోహిత్ రావు, శరత్ లతో కలిసి సీబీఐ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. తొలి రోజు కావడంతో కోర్టు ఆదేశాల కాపీ, వ్యక్తిగత సమాచారాన్ని అందించిన తరువాత వీరిని కవితను కలిసేందుకు అనుమతించారు.

# రెండు విగ్రహాలు స్వాధీనం.. ఏడుగురిపై కేసు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గుప్త నిధుల కోసం జరిపిన తవ్వకాల్లో బయటపడ్డ రెం డు విగ్రహాలను స్వాధీనం చేసుకొని ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చిట్యాల ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకా రం.. మండలంలోని వరికోల్‌పల్లి శివారులో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్ తమకు ఫిర్యా దు చేశారని అన్నారు. దీనిపై దర్యాప్తు చేయగా విగ్రహాలు దొరికిన విష యం వాస్తవమేనని తెలిసిందని అన్నారు. ఈ మేరకు కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారించగా వేంకటేశ్వరస్వామి, లక్ష్మీదేవి విగ్రహాలు దొరికినట్లు తేలింద అన్నారు. తవ్వకాలు జరిపిన వరికోల్‌పల్లి, అందుకుతండాలకు చెందిన వంగల రమేశ్, గోవిందుల రాజయ్య, వల్లపు జనార్దన్, చెక్క రమేశ్, గోవిందుల సదయ్య, గుండబోయిన సదయ్య, దామెరశెట్టి వీరయ్యలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066